రైతు రుణమాఫీతో వ్యవసాయం బలోపేతం

- కాంగ్రెస్ హయాంలో రైతులకు మేలు
- సీఎం రేవంత్ రెడ్డి అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు
- డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి

కొండపాక రైతు వేదికలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ను అధికారులు,రైతులతో కలిసి చూస్తున్న డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి

కొండపాక, జూలై 18 (ప్రభ న్యూస్)
చిన్న సన్న కారు రైతుల జీవితాల్లో రైతు రుణమాఫీతో సువర్ణధ్యాయం ప్రారంభమైందని డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి అన్నారు. గురువారం రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమం సందర్భంగా కొండపాక మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని రైతులతో కలిసి విన్నారు. అనంతరం రైతు రుణమాఫీ సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డిసిసిబి చైర్మన్ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీ నెరవేర్చడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఏకకాలంలో రుణమాఫీని పూర్తి చేయడం దేశ చరిత్రలోనే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న చారిత్రక నిర్ణయంగా అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను సమర్థవంతంగా ప్రజలకు అందిస్తుందన్నారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతన్నలకు రుణమాఫీతో ఊరట కలిగించి వ్యవసాయానికి పునః రుజ్జీవం పోశారనీ అన్నారు. అసాధ్యాలను సుసాధ్యం చేసే కార్యసాధకుడు సిఎం రేవంత్ రెడ్డి అని కొనియాడారు. డిసిసిబి ద్వారా ఉమ్మడి జిల్లాలో వ్యవసాయ రంగాన్ని మరింత పటిష్టం చేస్తామన్నారు. అతి తక్కువ వడ్డీ రేట్లతో రైతులకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. రుణమాఫీ మంజూరై లబ్ధి పొందనున్న రైతులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతోపాటు కొండపాక మండ లం తహసిల్దార్ దిలీప్ నాయక్, ఎంపీ డీవో వెంకటేశ్వర్లు, తాజా మాజీ ఎంపీపీ మంచాల అనసూయ కనకరాములు, మండల వ్యవసాయ అధికారులు ప్రియ దర్శని, ఏఈఓలు మౌనిక, విష్ణు, రమ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, డైరెక్టర్లు బూరుగుల సురేందర్ రావు, నరసింహచారి, కొండపాక మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాసరి లింగా రావు , కుకునూరుపల్లి మండల అధ్యక్షుడు విరూపాక శ్రీనివాస్ రెడ్డి, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కొండపాక రైతు వేదిక ముందు సీఎం రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిస్తున్న దేవేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

దుద్దెడలో రైతు రుణమాఫీ సంబరాలలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

దుద్దెడలో రైతు రుణమాఫీ సంబరాలు

కొండపాక జూలై 18 (ప్రభ న్యూస్)
దుద్దెడ రైతు వేదిక క్లస్టర్ పరిధిలో గ్రామంలోని గాంధీ కూడలి వద్ద రైతు రుణమాఫీ సంబరాలను స్థానిక కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అఖిల్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అనంతుల నరేందర్, తోగుట మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మంచాల చిన్న శ్రీనివాస్ తదితరులు పాల్గొని సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో కొమ్ము మల్లికార్జున్, పబ్బోజు రాజయ్య, కందుగుల సతీష్, శంభయ్య, రాజు, కార్తీక్, సుదర్శన్ , తదితరులు పాల్గొన్నారు.

మహిళల పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు

లకుడారం జిల్లా పరిషత్ హైస్కూల్ లో షీటీం అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న సీఐ లతీఫ్ ఖాన్

కొండపాక, జూలై 18 (ప్రభ న్యూస్)
మహిళల పట్ల చిన్నచూపు ప్రదర్శిస్తూ అమర్యాదగా ప్రవర్తిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని కుకునపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని లకుడారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో షీ టీం అవేర్నెస్ ప్రోగ్రాంలో గురువారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ఆవశ్యకతను వివరించారు. చట్టాలపై అవగాహన పెంపొందించుకొని పరివర్తన కలిగిన సమాజాన్ని నిర్మించాలని విద్యార్థులకు సూచించారు . బాల్య వివాహాలు నిరోధించి మహిళల ఆరోగ్యాన్ని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రమాదాలు సంభవించినప్పుడు అంబులెన్సులు, పోలీసులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో షీ టీం ఏఎస్ఐలు శ్రీరాములు, సువర్ణ ఉపాధ్యాయులను పాల్గొన్నారు.

రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్

సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

- జిల్లా కోఆప్షన్ మాజీ సభ్యుడు సలీం

ములుగు, జూలై 18 (ప్రభ న్యూస్)
గత ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకున్నాడని జిల్లా కో ఆప్షన్ మాజీ సభ్యుడు సలీం పేర్కొన్నారు.గురువారం రైతులకు ఇచ్చిన హామీని అమలుపరస్తు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ మండల కేంద్రమైన ములుగు అంబేద్కర్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి మండల పార్టీ అధ్యక్షుడు తమ్మలి శ్రీనివాస్ తో కలిసి పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి, కడపల నరసింహారెడ్డి, శివారెడ్డి, శ్రీనివాస్ గుప్తా, మైపాల్ రెడ్డి, రమేష్, ముత్యం రెడ్డి, కృష్ణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కర్ణాకర్, ప్రభాకర్ గుప్తా, సత్యనారాయణ, ఐలయ్య ,వ్యవసాయ అభివృద్ధి అధికారి పృథ్వి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం కొరకు బహిరంగ ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట చట్టంగా పిలవబడును) క్రింద ఐఐఎఫ్ఎల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకు ముందు ఇండియా ఇన్ఫోలైన్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలువబడేది) (ఐఐఎఫ్ఎల్ హెచ్ఎఫ్ఎల్) కార్పొరేట్ కార్యాలయం ఫ్లాట్ నెం. 98, ఉద్యోగ్ విహార్, ఫేజ్-IV, గురుగావ్-122015 (హర్యానా) మరియు శాఖ కార్యాలయం: "డి.నెం.9-1/3/1, 2వ అంతస్తు, వెంకట లక్ష్మి ప్లాజా, బోడుప్పల్, పీర్జాదిగూడ మున్సిపాలిటీ, హైదరాబాద్, తెలంగాణ-500039" నకు తనఖా ఉంచిన స్థిరాస్తి అమ్మకం. ఐఐఎఫ్ఎల్ - హెచ్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారి ("ఎఓ") ఐఐఎఫ్ఎల్ - హెచ్ఎఫ్ఎల్ నకు బాకీ ఉన్న మొత్తాలు రాబట్టుకొనుట కొరకు "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే, ఉన్నది ఉన్నట్లుగానే మరియు ఎలాంటి రుణబాధ్యత లేకుండా" పద్ధతిన దానిని విక్రయించు హక్కుతో దిగువ రుణఖాతాలు/ప్రాస్పెక్ట్ నెంబర్లలో చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడిన నోటీసును అనుసరించి దిగువ ఆస్తి /లు స్వాధీనం చేసుకొన్నందున వెబ్‌సైట్: www.iiflonehome.com లో ఇవ్వబడిన ఇ-వేలం ప్లాట్ ఫారం ద్వారా దిగువ సంతకందారుచే అమ్మకం నిర్వహించబడును.

రుణగ్రహీత(లు)/సహ రుణగ్రహీత(లు)/ గ్యారంటారు(లు)	డిమాండ్ నోటీస్ తేది & మొత్తం	స్థిరాస్తి / హామీగల ఆస్తి యొక్క వివరణ	భౌతిక స్వాధీనతా తేది	రిజర్వు ధర
1. శ్రీ శంకర్ మెగావత్ 2. ఆటో డ్రైవర్, 3. శ్రీమతి మెగావత్ సీత, (ప్రాస్పెక్ట్ నెం. ఐఎల్ 10338223)	09-ఫిబ్రవరి-2024 రూ.4,66,573/- (నాలుగు లక్షల అరవై ఆరు వేల ఐదు వందల డెబ్బై మూడు రూపాయలు మాత్రమే) బిడ్ పెంపు మొత్తం రూ.20,000/- (ఇరవై వేల రూపాయలు మాత్రమే)	దిగువ ఆస్తి యావత్తూ: ఇం.నెం. 5-25, జైతారం తాండ వద్ద గొల్లపల్లి గ్రామం, చేగుంట మండలం, జిల్లా మెదక్, రామాయంపేట, తెలంగాణ, ఇండియా-502247. ఏరియా విస్తీర్ణం (చ.అ.లో): ఆస్తి రకం: భూమి_ఏరియా, నిర్మిత_ఏరియా, కార్పెట్_ఏరియా, ఆస్తి ఏరియా: 707.00, 440.8, 550.00. (ఏరియా విస్తీర్ణం 558 చ.అ.లు)	05-జూలై-2024 04-జూలై-2024 తేదీ నాటికి చెల్లించవలసిన మొత్తం బకాయి రూ. 5,23,551/- (ఐదు లక్షల ఇరవై మూడు వేల ఐదు వందల యాభై ఒక్క రూపాయలు మాత్రమే)	రూ. 1,31,000/- (ఒక లక్ష ముప్పై ఒక్క వేల రూపాయలు మాత్రమే) బయానా సొమ్ము ధరావతు (ఐఎండి) రూ. 13,100/- (పదమూడు వేల ఒక వంద రూపాయలు మాత్రమే)

ఆస్తి తనిఖీ తేది	ఇఎండి చివరి తేది:	ఇ-వేలం తేది/సమయం
20-ఆగస్టు-2024 11.00 గం.లు-14.00 గం.లు	22-ఆగస్టు-2024న సా.05.00 గం.ల వరకు	24-ఆగస్టు-2024న 11.00గం.లు - 13.00గం.లు

చెల్లింపు పద్ధతి: ఆన్‌లైన్ విధానంలో మాత్రమే ఇఎండి చెల్లింపులు చేయబడాలి. చెల్లింపులు చేయుటకు మీరు https://www.iiflonehome.com దర్శించండి మరియు ఆస్తి/హామీగల ఆస్తి కొరకు మాత్రమే అందుబాటులోగల లింక్ ద్వారా చెల్లించాలి.
గమనిక: ఒక్కొక్క ఆస్తి / హామీగల ఆస్తి కొరకు చెల్లింపు లింక్ వేరు వేరుగా ఉన్నది. బహిరంగ వేలం ద్వారా కొనుగోలు చేయుటకు ఆసక్తి కలిగిన మీరు ఆస్తి/ హామీగల ఆస్తి యొక్క ఉపయోగిస్తున్న లింక్ ను మీరు నిర్రాంతంకోవాలి.
సవరించిన బిడ్ యొక్క మిగిలిన చెల్లింపు కొరకు ఆర్టిజిఎస్/ఎన్ఇఎఫ్టి ద్వారా చెల్లించాలి. ఖాతా వివరాలు దిగువ ఇవ్వబడినవి: ఎ) ఖాతా పేరు: ఐఐఎఫ్ఎల్ హోం ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: స్టాండర్డ్ చార్టర్ బ్యాంక్, సి) ఖాతా నెం: 99002879xxxxx ఫోల్డ్ బై ప్రాస్పెక్ట్ నెం.; డి) ఐఎఫ్ఎస్సీ కోడ్: ఎస్‌సిబిఎల్0036001, ఇ) బ్యాంకు చిరునామా స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంక్, 90 ఎంజి రోడ్డు, ఫోర్ట్ ముంబాయి-400001.

నియమనిబంధనలు:

1. ఇ-వేలంలో పాల్గొనుట కొరకు ఆసక్తిగల బిడ్డర్లు ముందుగా సర్వీస్ ప్రొవైడర్ https://www.iiflonehome.com వారితో వారి వివరాలు నమోదు చేసుకోవాలి మరియు లాగిన్ ఖాతా, లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ సృష్టించుకోవాలి. ఆసక్తిగల బిడ్డర్లు ఇఎండి కొరకు చెల్లింపు వివరాలు, పైన పేర్కొన్న శాఖా కార్యాలయం వద్ద కెవైసి మరియు పాన్ కార్డ్ యొక్క ప్రతితోపాటు వారి "బిందరు ఫారం" సమర్పించాలి / సంపర్కలేసు.
2. బిడ్డర్లు "బిడ్ పెంపు మొత్తం" కాలం క్రింద పేర్కొన్న మొత్తాన్ని గుణిజాలలో వారి ఆఫరును పెంచవలెను. వేలం ముగియు సమయానికి చివరి 5 నిమిషాలలో బిడ్ వేయబడిన ముగింపు సమయం 5 నిమిషాల కొరకు ఆటోమేటిక్‌గా పొడిగించబడును.
3. సవరించిన బిడ్డరు ఏకే వారిచే బిడ్ ధర అంగీకరించిన 24 గంటలలోపు బిడ్ మొత్తం (ఇఎండి సర్దుబాటు తరువాత) 25% చెల్లించాలి. బిడ్ మొత్తం యొక్క మిగిలిన 75 శాతాన్ని హామీగల రుణదాతచే అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలోపు జమ చేయాలి. అన్ని చెల్లింపులు మరియు జమ చేయుట సర్దేశించిన విధానంలో మాత్రమే చేయవలెను.
4. కొనుగోలుదారు సేల్స్, వర్తించే స్టాంప్ డ్యూటీ, ఫీజులు మరియు ఆస్తికి సంబంధించి అన్ని పన్నులు మరియు చెల్లించవలసిన వాటి అన్నింటితో సహా మున్సిపల్ పన్ను, విద్యుత్ ఛార్జీలు, భూమి మరియు అన్ని ఇతర అనుషంగిక ఖర్చులు, ఛార్జీలు వంటి ఏవేని ఇతర చట్టబద్ధ బకాయిలు లేదా ఇతర బకాయిలు చెల్లించాలి.
5. బిడ్డర్లు ఇ-వేలం అమ్మకపు ప్రక్రియలలో పాల్గొనుట కొరకు వారి బిడ్లు సమర్పించుటకు ముందు వేలం అమ్మకం యొక్క పూర్తి నియమ నిబంధనలు మరియు వేలం దరఖాస్తు ఫారం కొరకు వెబ్‌సైట్ https://www.iiflonehome.com మరియు https://www.iifl.com/home-loans/properties-for-auction ద్వారా పరిశీలించవలసినదిగా కోరడమైనది.
6. వివరాలు, సహాయక ప్రక్రియ మరియు ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణ కొరకు ఆసక్తిగల బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ ఇ-మెయిల్ ఐడి: care@iiflonehome.com, లో దయచేసి సంప్రదించగలరు, సపోర్ట్ హెల్ప్ లైన్ నెం.లు: @ 18002672499.
7. అన్ని వివరాలు సంబంధించి ఏదేని వివరణలు, అన్ని తనిఖీ మరియు ఆన్‌లైన్ బిడ్ మొదలగువాటి కొరకు ఐఐఎఫ్ఎల్-హెచ్ఎఫ్ఎల్ టోల్ ఫ్రీ నెం. 1800 2672 499లో 9.30గంటల నుండి 18.00గంటల మధ్య సోమవారం నుండి శుక్రవారం వరకు కాల్ చేయగలరు లేదా ఇ-మెయిల్ : care@iiflonehome.com నకు వ్రాయగలరు.
8. 7 రోజుల లోపు పూర్తికంగా స్వాధీనం చేసుకునే సమయంలో హామీగల ఆస్తులలో ఉన్న గృహోపకరణాలను సేకరించుకోవలసిందిగా పై సదరు రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయబడుచున్నది, లేని యెడల ఆస్తి యొక్క ఏదేని నష్టమునకు ఐఐఎఫ్ఎల్ - హెచ్ఎఫ్ఎల్ ఎట్టి పరిస్థితులలోనూ ఎలాంటి బాధ్యత వహించదు.
9. తదుపరి రుణగ్రహీతలకు కు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, పై సదరు గృహోపకరణాలను సేకరించుకోవడంలో వారు విఫలమైతే చట్ట ప్రకారం వాటిని విక్రయించడం జరుగుతుంది.
10. పైన నిర్దేశించిన సమయంలోపు సవరించిన బిడ్డరు / వేలం కొనుగోలుదారు ఏ స్థాయిలోనైనా చెల్లింపు చేయుటలో విఫలమైన యెడల అమ్మకం రద్దు చేయబడును మరియు అప్పటికే చెల్లించిన మొత్తం (ఇఎండితో సహా) స్వాధీనపరుచుకోబడును మరియు ఆస్తి మరొకసారి అమ్మకానికి ఉంచబడును.
11. దీనికి సంబంధించి ఏ కారణం చూపకుండానే బిందరు/వేలం వాయిదా చేయుట/రద్దు చేయుట లేదా నియమ నిబంధనలు మార్పు హక్కు ఎటి కలిగి ఉంటారు. బిందరు/వేలం విషయంలో ఏదేని వివాదం ఉన్న ఎడల ఐఐఎఫ్ఎల్ హెచ్ఎఫ్ఎల్ యొక్క ఏటి వారిచే తుది నిర్ణయం.

SARFAESI ACT 2002 యొక్క రూల్ 8(6) క్రింద చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకం ప్రకటన
రుణగ్రహీత బిందరు / వేలం తేదీకి లోపు ఈ తేదీ వరకు వడ్డీ మరియు అనుషంగిక వ్యయాలతోపాటు పైన పేర్కొన్న విధముగా మొత్తాన్ని తిరిగి చెల్లించుటకు ఇందుమూలముగా తెలియజేయుచున్నారు. విఫలమైన ఎడల ఆస్తి వేలం / అమ్మకం నిర్వహించబడును మరియు మిగులు బకాయిలు ఏవేని ఉంటే వడ్డీ మరియు ఖర్చులతో రాబట్టుకోబడును.

ప్రదేశం : మెదక్, తేది: 19-జులై-2024 సం/- అధీకృత అధికారి, ఐఐఎఫ్ఎల్ హోం ఫైనాన్స్ లిమిటెడ్

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : 501, సలర్‌పూర్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

వేలం ప్రకటన

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికీ వారిచే సర్దుబాటు చేయబడ లేదు. రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం చేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 29.07.2024న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీత లతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

శాఖ	ఖాతా నెం.	ఖాతాదారుని పేరు	తండ్రి/ భర్త లేదా భార్య పేరు	చిరునామా	ఖాతా తెరచిన తేది	చెల్లించవలసిన మొత్తం
జూబ్లీహిల్స్	103942510542	వంశీ పిన్నోజి	తండ్రి పిన్నోజి నర్సింహారావు	12 5 90 గణేష్ నగర్, సిద్ధిపేట, మెదక్, తెలంగాణ-502103.	19/02/2024	132,608.9

వేలం తేది : 29.07.2024 న మ॥ 03.00 గం॥లకు

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.
సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్